www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
10 ANNIVERSARY Celebration
Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 292
పేజీలు : 3
సోమవారం 25.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## అగ్నిగుండంలా రాష్ట్రం

- వడదెబ్బతో 16 మంది మృతి

**టీ మీడియా, మే 24, అమరావతి బ్యూరో :** మే నెల చివరికి వస్తున్నా ఎండ తీవ్రత ఇంకా తగ్గుముఖం పట్టడంలేదు. వేడి సెగకు రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. 2015, 2023వ సంవత్సరాల మాదిరి ఈ ఏడాది సైతం ఎల్?నినో ప్రభావం ఉండటం మూలంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడిగాలులు ఎక్కువగా రావడంతో ఉక్కపోత అధికమవుతోంది. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు. అయినా ఎండ వేడికి తట్టుకోలేని ప్రజలు వడదెబ్బకు గురవుతున్నారు. అలానే ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేడిగాలుల తీవ్రత కారణంగా శనివారం ఒక్కరోజే వివిధ ప్రాంతాల్లో వడదెబ్బతో 16 మంది చనిపోయారు.



# ఇంధన స్వయంసమృద్ధి దిశగా భారత్



- ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయంగా డైమిథైల్ ఈథర్
- దిగుమతులు తగ్గించే దిశగా భారత్ అడుగులు

**టీ మీడియా,మే24,ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని సోలాపూర్? జిల్లాలో బాలాజీ అమైన్స్? లిమిటెడ్? సంస్థ దేశంలోనే మొదటి వాణిజ్య స్థాయి డైమిథైల్? ఈథర్? (డీఎంఈ) తయారీ ప్లాంట్?ను ప్రారంభించింది. ఈ విధంగా ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం, ఇంధన స్వయంసమృద్ధి దిశగా భారత్? ముందడుగు వేసింది. భారత్ ఎక్కువగా ఎల్?పీజీ దిగుమతులపై ఆధారపడుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, అస్థిర ఇంధన మార్కెట్లో నేపథ్యంలో ఇది భారత్?కు భారంగా మారుతోంది. అందుకే ఎల్?పీజీ దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి భారత్? చేస్తున్న ప్రయత్నాల్లో ఈ ప్రాజెక్ట్ ఒక కీలక ముందడుగుగా చెప్పవచ్చు. మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్?మెంట్? కార్పొరేషన్? పరిధిలోని చించోలిలో ఉన్న ఈ డీఎంఈ కేంద్రం వార్షిక సామర్థ్యం 1,00,000 మెట్రిక్ టన్నులు. ఇది మే 20 నుంచి తన వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది. డీఎంఈని స్వచ్ఛంగా మండే ఇంధనంగా పరిగణిస్తారు. దీనిని ఎల్?పీజీ స్థానంలో పూర్తిగా ఉపయోగించవచ్చు. లేదా ఎల్?పీజీతో కలపవచ్చు. యూరప్?, ఆసియాలోని చాలా దేశాలు ఇప్పటికే డీఎంఈని ఎల్?పీజీలో 20 శాతం వరకు కలుపుతున్నాయి. భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్? (బీఐఎస్?) ఇటీవల ఎల్?పీజీతో డీఎంఈను 8 శాతం వరకు కలపడానికి అనుమతి ఇచ్చింది. ఇది దేశీయ ఇంధన వ్యవస్థలో డీఎంఈని క్రమంగా ప్రవేశపెట్టడానికి మార్గాన్ని సుగమం చేసింది. భారత్? తన ఎల్?పీజీ అవసరాల్లో దాదాపు నాలుగో వంతును దిగుమతి చేసుకుంటున్న తరుణంలో ఈ పరిణామం జరగడం గమనార్హం.

ప్రముఖ శాస్త్రవేత్త, నీతి ఆయోగ్ మాజీ సభ్యుడు వీకే సారస్వత్? ఈటీవీ భారత్?తో మాట్లాడుతూ, "డీఎంఈ ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయ ఇంధనంగా మారుతోంది. ఇ ది ఎల్?పీజీ స్థానాన్ని భర్తీ చేయగలదు. ఎల్?పీజీతో దీనిని కలపడం ద్వారా ఇంధన దిగుమతులపై ఆధారపడడాన్ని భారత్ తగ్గించుకోవచ్చు" అని చెప్పారు.

'స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక ముడి పదార్థాలు ఉపయోగించి డీఎంఈను దేశీయంగానే తయారు చేయడమే దీర్ఘకాలిక లక్ష్యమని' వీకే సారస్వత్ వివరించారు. డీఎంఈ ఉత్పత్తిలో ఉపయోగించే కీలక ముడి పదార్థమైన మిథనాల్?ను బొగ్గు ఆధారిత ప్రక్రియతో సహా పలు మార్గాల ద్వారా ఉత్పత్తి చేయవచ్చునని ఆయన చెప్పారు. పుణెలోని నేషనల్ కెమికల్ లాబొరేటరీ (ఎన్?సీఎల్) ఇప్పటికే ఉత్ప్రేరక సాంకేతికతతో పాటు స్వదేశీ డీఎంఈ సాంకేతికతను అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. 'ఒక పైలట్ ప్లాంట్ ఇప్పటికే పనిచేస్తుండగా, మరికొన్ని ప్రైవేటు కంపెనీలు కూడా దిగుమతి చేసుకున్న మిథనాల్?ను ఉపయోగించి భారీ ఎత్తున ఉత్పత్తిని ప్రారంభించాయి' అని ఆయన అన్నారు.

### దేశ ఇంధన భద్రత కోసం!

బాలాజీ అమైన్స్ ప్లాంట్?ను పూర్తి సామర్థ్యంతో నడిపితే, అది ఏటా సుమారు ఒక లక్ష టన్నుల మిథనాల్?ను వినియోగిస్తుంది. అయితే భారత ఇంధన భద్రత లక్ష్యాల కోసం ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామ్? రెడ్డి తెలిపారు. "భారతదేశ ఇంధన భద్రతను బలోపేతం చేసే దిశగా ఇది చాలా కీలకమైన అడుగు. ప్రస్తుతం భారత్ విదేశాల నుంచి భారీ పరిమాణంలో ఎల్?పీజీని దిగుమతి చేసుకుంటోంది. అయితే ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, అవి ఇంధన సరఫరా గొలుసును నేరుగా ప్రభావితం చేస్తుండడం మనం చూస్తున్నాం. అందుకే ఇంధన రంగంలో మన దేశం స్వావలంబన సాధించే దిశగా పయనించడానికి ఇదే సరైన సమయం" అని రామ్ రెడ్డి పేర్కొన్నారు.

### చాలా యూజ్‌ఫుల్

హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, బిస్కట్? తయారీ, ఏరోసోల్ అనువర్తనాలు, సిరామిక్స్, బల్బుల తయారీ లాంటి రంగాల్లో డీఎంఈ ఉపయోగపడుతుంది. అలాగే బల్క్ ఎల్?పీజీ వినియోగంపై ఎక్కువగా ఆధారపడే ఇతర పరిశ్రమల్లో డీఎంఈకి భారీ వాణిజ్య సామర్థ్యం ఉందని కంపెనీ విశ్వసిస్తోంది. 'డీఎంఈని ఎల్?పీజీతో మిళితం చేసి, ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాల ద్వారా వినియోగించుకోవచ్చు. కాబట్టి రానున్న ఏళ్లలో ఇది భారతదేశానికి ఆర్థికంగా, ఆచరణాత్మకంగా ప్రత్యామ్నాయ ఇంధనంగా మారే అవకాశం ఉంది' అని రామ్? రెడ్డి అన్నారు.

### సామర్థ్యం చాలా పరిమితం

కాగా, మన దేశంలో మిథనాల్? ఉత్పత్తి సామర్థ్యం పరిమితంగానే ఉందని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. 'భారతీయ మిథనాల్ తయారీదారులు చాలా మంది ప్రస్తుతం సహజ వాయువు సరఫరాలపై ఎక్కువగా ఆధారపడి ఉన్నారు. ఇది దిగుమతులపై ఆధారపడడాన్ని మరో స్థాయికి పెంచుతోంది. అయితే భవిష్యత్తులో దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, భారత్? మిథనాల్? ఉత్పత్తి కోసం బొగ్గు గ్యాసిఫికేషన్?పై దృష్టి పెట్టాలి' సారస్వత్? పేర్కొన్నారు. అయితే ఇందుకోసం పెట్టుబడులను ప్రోత్సహించడం, దేశీయ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడం లక్ష్యంగా కేంద్రం ఇప్పటికే రూ.37,500 కోట్లతో బొగ్గు గ్యాసిఫికేషన్? మిషన్?ను ప్రారంభించిందని ఆయన తెలిపారు.డీఎంఈ వల్ల అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే, భారతదేశంలోని ప్రస్తుత ఎల్?పీజీ పంపిణీ నెట్?వర్క్?ను దీని కోసం వాడుకోవచ్చు. నిల్వ వ్యవస్థలు, రవాణా మౌలిక సదుపాయాలు, సిలిండర్లు, బర్నర్?లు చాలా వరకు డీఎంఈకి అనుకూలంగా ఉంటాయని, కేవలం చిన్నపాటి మార్పులు మాత్రమే అవసరం' అని సారస్వత్? వివరించారు. 'డీఎంఈ అనేది ఎల్?పీజీ కంటే చౌక. అందువల్ల గృహాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుంది' అని ఆయన పేర్కొన్నారు. 'ప్రస్తుతం భారత్?లో ఎల్?పీజీలో 8 శాతం డీఎంఈ కలపడం ప్రారంభం అవుతోంది. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ఇంకా ప్రణాళిక దశలోనే ఉన్నాయి. దేశవ్యాప్త అమలుకు ముందు పైలట్ ప్రాజెక్టులను మూల్యాంకనం చేస్తున్నాయన్నారు. పలు పరీక్షలు, అధ్యయనాల అనంతరం భవిష్యత్?లో దీనిని క్రమంగా 20 శాతానికి పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని' ఆయన పేర్కొన్నారు. కాగా, పైప్డ్ నేచురల్ గ్యాస్ నెట్?వర్క్?ల వైపు నగరాలు మళ్లుతున్న తరుణంలో, ఖాళీగా ఉన్న ఎల్?పీజీ ట్యాంకర్లను డీఎంఈ రవాణాకు కూడా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రతిపాదించింది. ఎల్?పీజీ కంటే డీఎంఈ తక్కువ పీడనం వద్ద పనిచేస్తుందని, అందువల్ల పూర్తిగా వినియోగంలో లేని లాజిస్టిక్స్ ఆస్తులను సద్వినియోగం చేసుకోవడానికి ఇది సాయపడుతుందని పేర్కొంది.

### ఈవీ బ్యాటరీ కమికల్స్

ప్రత్యామ్నాయ ఇంధనాలతో పాటు, బాలాజీ అమైన్స్ సంస్థ ఎలక్ట్రిక్ వెహికల్? బ్యాటరీ కెమికల్స్? విభాగంలోనూ వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం బ్యాటరీ-



గ్రేడ్ రసాయనాలను తయారు చేయడానికి ప్లాంట్లను ఆధునీకీకరణ చేస్తోంది. ఇవి ఇప్పటికే ఈవీ బ్యాటరీ ఎలక్ట్రోలైట్?లో కీలక భాగమైన ఎలక్ట్రానిక్?-గ్రేడ్? డైమిథైల్ కార్బొనేట్?ను ఉత్పత్తి చేస్తున్నాయి. దీని వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 15వేల మెట్రిక్ టన్నులు. దీనితోపాటు ఈవీ బ్యాటరీల తయారీలో ఉపయోగించే సాల్వెంట్ (ద్రావకం)? అయిన ఎలక్ట్రానిక్-గ్రేడ్? ఎన్?-మిథైల్? పెరోలిడోన్?ను కూడా ఉత్పత్తి చేస్తోంది.

### అది మనకు చాలా ప్లస్

పుణెలోని సీఎస్?ఐఆర్-నేషనల్ కెమికల్ లాబొరేటరీ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్? డాక్టర్ తిరుమలైస్వామి రాజా ఈటీవీ భారత్?తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "డీఎంఈ అనేది ఎల్?పీజీకి అత్యంత అనుకూలమైన ప్రత్యామ్నాయం. ఎందుకంటే ఇది తక్కువ ఉద్గారాలతో చాలా స్వచ్ఛంగా మండుతుంది. దీనిని బయోమాస్?, వ్యర్థాల వంటి బహుళ దేశీయ వనరుల నుంచి ఉత్పత్తి చేయవచ్చు. హైడ్రోజన్ వంటి ఇంధనాలతో పోల్చితే, మనదేశంలో ప్రస్తుతం ఉన్న ఎల్?పీజీ మౌలిక సదుపాయాలు డీఎంఈకి అతిపెద్ద ప్లస్ పాయింట్. ఎందుకంటే చాలా తక్కువ మార్పులతో దీనిని ప్రస్తుత వ్యవస్థలో విలీనం చేయవచ్చు" అని అన్నారు. ఇక భారతదేశపు మొదటి వాణిజ్య డీఎంఈ ప్రాజెక్టు సాధించే విజయం, స్వచ్ఛమైన ప్రత్యామ్నాయ ఇంధనాలు, దేశీయ మిథనాల్ ఉత్పత్తి, దీర్ఘకాలిక ఇంధన వైవిధ్య వ్యూహాలపై తీసుకునే విధానపరమైన నిర్ణయాలను నిర్దేశిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఖర్చు మించితే రాష్ట్రమే భరించాలి

## వీబీ జీరామ్‌జీ అమలుకు మార్గదర్శకాలు




**టీ మీడియా, మే 24, అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో జులై 1 నుంచి అమలు చేయనున్న వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (వీబీ జీ రామ్ జీ) పథకానికి కేటాయించిన నిర్దేశిత నిధుల (నార్మేటివ్ బడ్జెట్) కంటే మించి ఖర్చు చేస్తే అదనపు నిధులు రాష్ట్రాలే భరించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. శ్రామికులకు వేతనాలు, నిరుద్యోగ భృతి గడువులోగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సూచించింది. పథకం అమలుకు రాష్ట్ర స్థాయిలోనూ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది.

### ముసాయిదాపై 30 రోజుల్లోగా అభ్యంతరాలు

వీబీ జీరామ్?జీ పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ముసాయిదా విడుదల చేసింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. ముసాయిదాపై ప్రజలు, నిపుణులు, 30 రోజుల్లోగా అభ్యతరాలు, సూచనలు చేయొచ్చు. వాటిని పరిశీలించాక తుది నిబంధనలు కేంద్రం ఖరారు చేయనుంది. వీబీ జీరామ్?జీ లో రాష్ట్రాల్లో గ్రామీణ జనాభా, జీవోనపాధి, ప్రజల ఇతర అవసరాల ఆధారంగా ఏటా రాష్ట్రాలకు నార్మేటివ్ బడ్జెట్ కేటాయిస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 40శాతం గా నిర్ణయించారు.

### జాబ్ కార్డు కలిగిన శ్రామికులకు 15 రోజుల్లో పని


ఉదాహరణకు 2026-27లో రాష్ట్రంలో 10వేల649 కోట్లు ఖర్చు చేయాలన్నది లక్ష్యమైతే ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.6,389.40 కోట్లు , రాష్ట్ర ప్రభుత్వం రూ.4,259,60 కోట్లు సమకూర్చనున్నాయి. వేతనాలు, నిరుద్యోగ భృతి శ్రామికుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీ విధానంలో జమ చేయాలన్నారు. నగదు రహితంగానే చెల్లింపులు చేయాలి. ఆధార్ ఆధారితంగా చట్టాలకు లోబడి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన శ్రామికులు వారు అడిగిన 15 రోజుల్లో పని కల్పించాలన్నారు. లేదంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి కోరొచ్చునని వివరించారు. ఎంత చెల్లించాలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, విపత్తుల నివారణ పనులకు కొత్త పథకంలో ప్రాధాన్యమివ్వనున్నారు.

### రాష్ట్ర స్థాయి కౌన్సిల్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి

జీరామ్‌జీ అమలుకు రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, డైరక్టర్, ఇతర ప్రభుత్వశాఖలకు చెందిన మరో ఆరుగురు సభ్యులుగా వ్యవహరిస్తారు. పథకం అమలుతోపాటు పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు కమిటీ చేపట్టనుందన్నారు. ఉపాధి హామీ పథకంలో మాదిరిగానే జీరామ్‌జీ రాష్ట్ర స్థాయి కౌన్సిల్ ఉంటుందని, దీనికి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటారని తెలిపింది. ప్రభుత్వం నామినేట్ చేసిన మరో 15 మంది సభ్యులుగా ఉండనున్నారు. రాష్ట్రంలోని పంచాయతీలను ఏబీసీ కింద మూడు విభాగాలుగా విభజించి పథకాన్ని అమలు చేయనున్నారు. కేటగిరి-ఏ పంచాయతీలకు అత్యధిక ప్రాధాన్యమివ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వ జారీ చేయబోయే మార్గదర్శకాలకు లోబడి ఈ విభజన చేస్తారు.

మండలి అధ్యక్షుడిగా కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జాతీయ స్థాయిలోనూ కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ మండలి ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి మండలి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. పలు కేంద్ర శాఖల ప్రతినిధులు, రాష్ట్రాల అధికారులు, నిపుణులు, పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారు. మహిళలకు మూడో వంతు ప్రాతినిధ్యం కల్పించనున్నారు. కేంద్ర మండలి ఏడాదిలో కనీసం రెండు సార్లు సమావేశం కావాలి.

# సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా మెరుగైన సేవలు




- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు



**టీ మీడియా, మే 24, ఖమ్మం:** కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలినాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో మార్పులు

- ఆరు నుంచి మూడుకు తగ్గనున్న జోన్లు



**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :** దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో జూన్ 1 నుంచి భారీగా పరిపాలన మార్పులు జరగనున్నాయి. సికింద్రాబాద్‌లోని రైలు నిలయం కేంద్రంగా ఇప్పుడు పనిచేస్తున్న 6 డివిజన్లతో కార్యకలాపాలు మే 31 వరకే కొనసాగుతాయి. ఇక దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో డివిజన్ల సంఖ్య 3 అంటే సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్(మహారాష్ట్ర)కి తగ్గనుంది. దీంతో పరిపాలనా భారం కొంత తగ్గనున్నప్పటికీ సికింద్రాబాద్ డివిజన్ పరిధి భారీగా పెరగనుంది. జోన్ పరిధి 6,637 ట్రాక్ కిలో మీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలో మీటర్లకు పరిమితం కానుంది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అమల్లోకి వస్తుండటంతో విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్త రైల్వేజోన్ పరిధిలోకి వెళ్లడం ఇక తథ్యమే. గుంటూరు డివిజన్‌లో ఉన్న పగిడిపల్లి-విష్ణుపురం-జాన్‌పహాడ్, అలాగే గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్ సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం అవుతాయి.

**సాఫీగా పునర్విభజన**

దక్షిణ మధ్య రైల్వేజోన్ పునర్విభజన, కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు సాఫీగా సాగేందుకు భారత రైల్వేబోర్డు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా ఇటీవల రెండు జోన్ల ఉన్నతాధికారులతో రైల్వే బోర్డు ఛైర్మన్ ఆన్‌లైన్‌లో వీడియో కాన్ఫరెన్స్? ద్వారా సమావేశం నిర్వహించి జూన్ 1 నుంచి విడివిడిగా కార్యకలాపాల సన్నద్ధతపై సమీక్షలు చేశారు. దీంతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి 204 కిలో మీటర్ల మేర పెరగనుంది. వంటి అంశాలపై స్టేషన్ మాస్టర్లకు సిగ్నళ్లను డివిజన్ కంట్రోల్‌రూంలోని కంట్రోలర్లు ఇస్తారు.

### కొత్త జోన్‌కు ఉద్యోగుల కేటాయింపు

దక్షిణ కోస్తా జోన్ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేసేందుకు రైల్వే బోర్డు పలు కీలక నిర్ణయాలు తీనుకుంది. ఇప్పటికే జనరల్ మేనేజర్, ప్రిన్సిపల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ పోస్టుల్లో సంబంధిత అధికారులను నియమించగా వారు ఇప్పటికే విధుల్లో చేరారు. దక్షిణ కోస్తా జోన్‌కు 128 గెజిటెడ్, 1,100 నాన్‌గెజిటెడ్ అధికారుల పోస్టులను రైల్వేబోర్డు ఇటీవల మంజూరు చేసింది.

# హ్యామ్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రవ్యాప్తంగా భారీ రహదారి విస్తరణకు మంత్రివర్గం శ్రీకారం



**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న హ్యామ్ (హైబ్రిడ్ అన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 441 రహదారులను 34 ప్యాకేజీల్లో అభివృద్ధి చేయనున్నారు. సుమారు రూ.13,006.27 కోట్ల వ్యయంతో 6,092.37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంలో ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

**5 శాతానికి మించి కోట్ వద్దన్న రేవంత్ రెడ్డి**

హ్యామ్ టెండర్లకు సంబంధించిన ఫైనాన్షియల్ బిడ్‌లను ఇటీవల అధికారులు తెరిచినప్పుడు పలువురు గుత్తేదారులు అంచనా వ్యయాన్ని మించి ధరలను కోట్ చేసినట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా స్పందించినట్లు సమాచారం. ప్రాజెక్టుల వ్యయం 5 శాతానికి మించి పెరగకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు మరోసారి నివేదికల్లో మార్పులు చేసి మంత్రివర్గం ముందు సమర్పించారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని ఆదా చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ నిర్ణయం సూచిస్తోంది.

**గుత్తేదారులకు ప్రభుత్వ మద్దతు**

హ్యామ్ మోడల్‌లో గుత్తేదారులు తమ వాటాగా 60 శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారికి కొన్ని ఆర్థిక సడలింపులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గుత్తేదారుల వాటాపై వర్తించే జీఎస్టీకి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది. దాదాపు 9.30 శాతం మేర జీఎస్టీ మొత్తాన్ని రీయింబర్స్ చేయనున్నట్లు సమాచారం. అలాగే రహదారుల నిర్వహణలో భాగంగా అవసరమయ్యే పెట్రోలింగ్, అంబులెన్స్ వాహనాల ఖర్చు సుమారు 4.46 శాతం వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇకపై ఈ వాహనాలను ప్రభుత్వమే సమకూర్చాలని నిర్ణయించారు. ఈ చర్యల వల్ల గుత్తేదారులపై ఆర్థిక భారం తగ్గి, అదనపు కోట్ 5 శాతంలోపే ఉండేలా అవకాశం ఏర్పడనుంది.

**సిద్దిపేటలో అత్యధిక ఎక్సెస్**

ఆర్‌అండ్‌బీ శాఖ టెండర్లలో వచ్చిన అదనపు కోట్‌ల వివరాలను కూడా అధికారులు మంత్రివర్గం ముందు ఉంచారు. అందులో అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో కీస్టోన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 75 శాతం అదనపు కోట్ చేసినట్లు సమాచారం. మరోవైపు అత్యల్పంగా ఖమ్మం-2 ప్యాకేజీలో మేఘా సంస్థ 14.40 శాతం మాత్రమే కోట్ చేసినట్లు తెలిసింది. ఈ తేడాలు ప్రాజెక్టు వ్యయాలపై చర్చకు దారి తీశాయి.

**గ్రామీణ రహదారులకూ ప్రాధాన్యం**

కేవలం ప్రధాన రహదారులకే కాకుండా గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తొలి దశలో 2,162 గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొత్తం 7,450 కిలోమీటర్ల మేర 17 ప్యాకేజీలుగా పనులు చేపట్టేందుకు మంత్రిమండలి అనుమతులు ఇచ్చింది. వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**జూన్ 2న శంకుస్థాపనకు సిద్ధం**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలపడే అవకాశం ఉంది.



## సురవరం జయంతిని విజయవంతం చేయాలి

**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :**

ఈ నెల 28న వనపర్తిలో సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతిని విజయవంతం చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం పెబ్బేరు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాహితీవేత్తగా, పత్రికా సంపాదకుడిగా, న్యాయవాదిగా,ప్రజా నాయకుడిగా తెలంగాణ ప్రాంతానికి ప్రతాపరెడ్డి విషయమైన సేవలందించారని అన్నారు. వనపర్తి నియోజకవర్గ మొట్ట మొదటి శాసన సభ్యుడిగా ఎన్నికైన విషయాన్ని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,రావుల చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు,శ్రీధర్ రావు దేశ్పాండే, వి.ప్రకాష్, డా.జయంతి,డా.తంగెళ్ల శ్రీదేవి రెడ్డి,డా.కి.వీరయ్య తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఉమా మహేశ్వర్, రామచందర్ జీ,మొయినుద్దీన్, ఈశ్వర్ రెడ్డి, బత్తుల మురళీధర్ గౌడ్,విజయ్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ముత్యాల, వీరన్న



**టీ మీడియా ,మే 24, కారేపల్లి,**

మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామంలో ఇస్లావత్ పార్వతి – – లక్ష్మన్ నాయక్ వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు భూక్యా రంగారావు, మాజీ సర్పంచ్ భానోత్ కుమార్, గూగులోత్ భగవాన్ దాస్, ఖమ్మం జిల్లా లైవ్ వేదిక ఇన్‌చార్జి బానోత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలిక సారయ్య, టీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బొబ్బిలి బుజ్జి యాదవ్, స్థానిక వైద్యులు గూగులోత్ బాబూలాల్, కృష్ణ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్ నాయక్, జగన్, శోభన్ బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ఆనంద్ ఎస్సీ హోదా రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్

**టీ మీడియా, మే 24 ,బాపట్ల :**

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ కలెక్టర్ వినోద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పులు, జేసీ నేతృత్వంలోని జిల్లా స్క్రూటినీ కమిటీ, ఆర్.డి.ఓ అందజేసిన నివేదికలను పరిగణలోకి తీసుకుని పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను కలెక్టర్ రద్దు చేశారు. క్రైస్తవ మతం ఆచరించేవారికి ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని క్షేత్రస్థాయిలో అమలు చేసే కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా యంత్రాంగం ప్రారంభించింది. భూవివాదంలో పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెంకు చెందిన అక్కల రామిరెడ్డి, కొందరు గ్రామస్థులపై పాస్టర్ ఆనంద్ ఐదేళ్ల క్రితం చందోలు పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. క్రైస్తవ మతంలోకి మారిన పాస్టర్ ఆనంద్ తనపై పెట్టిన అట్రాసిటీ కేసు చెల్లదని హైకోర్టులో రామిరెడ్డి పిటిషన్ వేశారు. విచారణ జరిపిన కోర్టు రామిరెడ్డిపై కేసు చెల్లదని కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఆనంద్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. క్రైస్తవ మతం ఆచరించే వారికి ఎస్సీ హోదా వర్తించదని ఈ ఏడాది మార్చి 24న తీర్పు ఇచ్చింది.



**ఎస్సీ సర్టిఫికెట్ ఎందుకు రద్దు చేయకూడదు?**

ఈ నేపథ్యంలోనే పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరుతూ జిల్లా యంత్రాంగానికి రామిరెడ్డి ఫిర్యాదు చేశారు. మళ్లీ హైకోర్టుని ఆశ్రయించారు. దీనిపై బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన నేతృత్వంలో జిల్లా స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి మే1న విచారణ జరిపింది. ఇరువురి వాదనలు విన్న అనంతరం ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని సిఫార్సు చేస్తూ కలెక్టర్‌కు కమిటీ నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా ఎస్సీ సర్టిఫికెట్ ఎందుకు రద్దు చేయకూడదో 15 రోజుల్లో తెలపాలంటూ ఆనంద్‌కు కలెక్టర్ ఈ నెల 3న నోటీసులు జారీ చేశారు. 18వతేదీలోగా రాత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. తన వివరణను తపాలా ద్వారా కలెక్టర్‌కు పంపిన పాస్టర్ ఆనంద్, ఈనెల 19న తుది విచారణకు హాజరై తన ఎస్సీ సర్టిఫికెట్ కొనసాగించాలని కోరారు. తాను పుట్టుకతో ఎస్సీనని పేర్కొన్నారు. తన వాదనకు మద్దతుగా 100 పేజీల పత్రాలు సమర్పించారు. వాటన్నింటిని పరిశీలించి, న్యాయ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

**సుప్రీంకోర్టులో మళ్లీ రివ్యూ పిటిషన్**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో తనపై అన్యాయంగా పాస్టర్ ఆనంద్ అట్రాసిటీ కేసు పెట్టి వేధించారని అక్కల రామిరెడ్డి తెలిపారు. ఆ పార్టీ నేతల బెదిరింపులు, పోలీసుల వేధింపులను తట్టుకుని న్యాయపోరాటం చేశానన్నారు. ఆనంద్ ఎస్సీహోదాను కలెక్టర్ రద్దు చేయడం సంతోషంగా ఉందన్నారు. అటు ఆనంద్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగిస్తానని సుప్రీంకోర్టులో ఇప్పటికే రివ్యూ పిటిషన్ వేశానని చెప్పారు.

## తెలంగాణలో మారుతున్న వాతావరణం

- మూడు రోజులు వర్షాలు, ఈదురుగాలులు

**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :**




తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. ఒకవైపు ఎండలు కొనసాగుతుండగా.. మరోవైపు నైరుతి రుతుపవనాలు చురుకుగా ముందుకు సాగుతున్నాయి. దీంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి.. ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఇక మరోవైపు దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్, ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో తెలంగాణలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

మూడు రోజుల వాతావరణ సూచన

సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. అదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినా.. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ఇంచుమించు ప్రస్తుత స్థాయిలోనే కొనసాగే అవకాశముందని పేర్కొంది.

కొన్ని జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక

వర్షాల సూచనలు ఉన్నప్పటికీ.. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడకూడదు. ఈదురుగాలుల సమయంలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలి. మధ్యాహ్నం వేళల్లో అధిక ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తగినంత నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి. రాబోయే రోజుల్లో నైరుతి రుతుపవనాల పురోగతితో తెలంగాణలో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

## వడదెబ్బతో యువకుడి మృతి

**టీ మీడియా ,మే 24, కూసుమంచి:**



వడదెబ్బతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారం ప్రకారం గట్టుసింగారం గ్రామానికి చెందిన దుంపల సాయి చరణ్ (31) ప్రైవేటుగా ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ కుటుంబ జీవనం గడిపేవాడు. అధిక ఎండలు ఉండడంతో గత రెండు రోజులుగా విరోచనాలు ,జ్వరం తో అస్వస్థతకు గురై ఇంట్లోనే ఉంటున్నాడు. ఓ పని అవసరం కొరకు పిల్లలతో భార్య శనివారం తమ పుట్టిల్లు ఆంధ్ర రాష్ట్రం కీ వెళ్లిందని గ్రామస్తులు తెలిపారు. కాగా అస్వస్థతకు గురై ఆరోజు రాత్రి ఇంట్లో ఒకరే ఉన్న సమయం లో వడదెబ్బతో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సాయి చరణ్ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య చిన్నారి, ఇద్దరూ కుమారులు ఉన్నారు. సాయి చరణ్ మృతితో కుటుంబం దిక్కులేనిదైంది. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధు ,మిత్రులు కన్నీరు మున్నీరయ్యారు. వడదెబ్బతో మృతి చెందిన దుంపల సాయి చరణ్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలని గట్టుసింగారం గ్రామ, కూసుమంచి మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి ఎంఎల్ఏ మేఘన్న చేయూత

**టీ మీడియా, మే 24, పెబ్బేరు:**



పెబ్బేరు మండలంలోని వై శాఖాపూర్ గ్రామంలో చాకలి పెద్ద సవుడన్న మరణించిన విషయాన్ని గ్రామ సర్పంచ్ కె ఎన్ నికిత కావలి గోవిందు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకొని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి స్పందించి మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికీ దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం మేఘన్నచేయూత కింద 5000 రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా వారి కుటుంబానికి అందజేయాలని తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో కావలి గోవింద్ నాయుడు గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు కడుకుంట్ల శ్రావణ్ కుమ్మరి శంకర్ గువ్వల గోపాల్ మరాఠి రామకృష్ణ ఉషాన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇంధన సంక్షోభం వేళ

- రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

**టీ మీడియా, మే 24, ఢిల్లీ బ్యూరో :**



ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన నేపథ్యంలో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే భారత్‌లో వారం రోజుల వ్యవధిలో పెట్రోల్, డీజిల్ ధరలు మూడు సార్లు పెరిగాయి. అలాగే గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంలోనూ పలు మార్పులు సంభవించాయి. అయితే ఈ సంక్షోభ సమయంలో భారత్‌కు ఒక గుడ్‌న్యూస్. రాజస్థాన్‌లోని జైసల్మేర్ బేసిన్‌లోని దండేవాలా క్షేత్రం (ఫీల్డ్)లో సహజ వాయువు నిల్వలు భారీగా బయటపడ్డాయి. ప్రభుత్వ రంగ ఇంధన సంస్థ అయిన ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాంతంలో గ్యాస్ నిల్వలు ఉన్న ఒక కొత్త పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. దీంతో దండేవాలా క్షేత్రం ద్వారా దేశం ఇంధన రంగంలో ఒక కీలకమైన పురోగతిని సాధించింది.

**ఆయిల్ ఇండియా లిమిటెడ్ ప్రకారం**

దండేవాలా క్షేత్రంలో తక్కువ లోతులో ఉండే సాను ఫార్మేషన్ అనే పొరలో తొలిసారిగా సహజవాయువు నిల్వలు ఉన్నట్లు ఆయిల్ ఇండియా లిమిటెడ్ సైంటిస్టులు గుర్తించారు. ప్రస్తుతం ఈ గ్యాస్ క్షేత్రం రోజుకు సగటున 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును ఉత్పత్తి చేస్తోంది. ఈ ప్రాథమిక ఉత్పత్తి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. విస్తృతమైన పరీక్షలు, అభివృద్ధి కార్యకలాపాల తర్వాత సహజ వాయువు ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగొచ్చు.

ఈ విజయం దేశ ఇంధన స్వయం సమృద్ధి దిశగా పడిన ఒక పెద్ద ముందడుగుగా ఇంధన రంగ నిపుణులు అభివర్ణించారు. చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్ చాలా కాలంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్త దేశీయ సహజ వాయువు నిల్వలను కనుగొనడం, ఉత్పత్తిని ప్రారంభించడం ఇంధన భద్రతకు ఒక సానుకూల సంకేతంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ చొరవ దేశీయంగా సహజ వాయువు లభ్యతను పెంచడానికి, దిగుమతులపై చేసే వ్యయాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణ రాజస్థాన్‌లో పెట్టుబడి, ఉపాధి అవకాశాలను పెంచుతుందని భావిస్తున్నారు.

**'దేశ ఇంధన రంగానికి దక్కిన విజయం'**

దండేవాలా క్షేత్రంలో నేచురల్ గ్యాస్ నిల్వలను ఆయిల్ ఇండియా లిమిటెడ్ కనుగొనడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది దేశ ఇంధన రంగానికి దక్కిన ఒక ముఖ్యమైన విజయంగా అభివర్ణించారు. ఈ క్రమంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందాన్ని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఇంధన భద్రత, స్వయం సమృద్ధి దిశగా నిరంతరం పురోగమిస్తోందని కొనియాడారు. దేశీయ ఇంధన స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ఇటువంటి ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయాలన్న భారత్ ప్రయత్నం రాజస్థాన్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ దండేవాలా క్షేత్రంలో కొత్త గ్యాస్ నిల్వలున్న పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, నాయకత్వంలో తక్కువ లోతులో ఉన్న సాను ఫార్మేషన్ నుంచి రోజుకు దాదాపు 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువు తొలిసారిగా విడుదల కావడం ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి మరింత ఊపునిస్తుంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందం పట్టుదల, సాంకేతిక నైపుణ్యం, అచంచలమైన నిబద్ధతకు అభినందనలు" అని హర్దీప్ సింగ్ పూరీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన అన్వేషణ పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడమే ఈ విజయానికి కారణమని ఆయిల్ ఇండియా లిమిటెడ్ స్పష్టం చేసింది. రాజస్థాన్‌లోని దండేవాలా క్షేత్రంలో సాధించిన ఈ చారిత్రక విజయానికి ప్రోత్సాహం, మద్దతు అందించిన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ధన్యవాదాలు తెలియజేసింది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా నిరంతర అన్వేషణ ప్రయత్నాలు, సాంకేతిక నైపుణ్యంతో దేశీయ హైడ్రోకార్బన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా దేశ ఇంధన భద్రతను పెంపొందించడానికి ఆయిల్ ఇండియా లిమిటెడ్ కట్టుబడి ఉందని పేర్కొంది.

# భూముల మార్కెట్ విలువలు పెంపు

- మూడు కేటగిరీల్లో ప్రతిపాదనలు

**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలు పెంచేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈనెల 28నుంచి పెరిగిన మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కసరత్తు పూర్తిచేసింది. ఒకటి రెండు రోజుల్లో పూర్తి వివరాలను ప్రభుత్వానికి నివేదించనుంది. మూడు శ్లాబుల్లో మార్కెట్ విలువలను పెంచడం ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి రూ.2 వేల కోట్లకుపైగా అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఓ కొలిక్కి వచ్చిన ప్రక్రియ**

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021, 2022లో రెండువిడతలుగా భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలు సవరించింది. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్లరిజిస్ట్రేషన్ విలువలు పెరిగాయి. గడిచిన నాలుగేళ్లలో స్థిరాస్తుల విలువలు భారీఎత్తున పెరిగినా ప్రభుత్వం మార్చలేదు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ మార్కెట్, బహిరంగ మార్కెట్ విలువల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అందులో భాగంగా అన్ని రకాల ఆస్తుల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలను సవరించేందుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటుచేసింది. గత నెల రోజులుగా కొనసాగుతున్న కసరత్తు దాదాపు పూర్తైనట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు.

**మూడు కేటగిరీల్లో పెంపు ప్రతిపాదనలు**

రాష్ట్రవ్యాప్తంగా144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో "రివిజన్ ఆఫ్ మార్కెట్ వాల్యూస్ గైడ్‌లైన్స్ కమిటీలు" క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశాయి. జాతీయ రహదారులు, వెడల్పాటి రోడ్లు 30 అడుగుల కన్నా ఎక్కువ 100 అడుగులవరకు రహదారులు ఉన్న ప్రాంతాలు వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు, పట్టణ విస్తరణ ప్రాంతాలు వంటి వివిధ కేటగిరీలుగా ప్రాంతాలను విభజించారు. అక్కడ అమల్లో ఉన్న విలువలను అధికారులు పరిశీలించారు. బహిరంగ, మార్కెట్ విలువల మధ్య భారీగా తేడా ఉన్నట్లు గుర్తించారు. రెండింటి మధ్య తక్కువ వ్యత్యాసం ఉన్న ప్రాంతాల్లో 25 శాతం, ఎక్కువ వ్యత్యాసం ఉన్న ప్రాంతాల్లో 50 శాతం, వాణిజ్యపరంగా వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో 100 శాతం వరకు విలువలు పెంచాలని కమిటీ ప్రభుత్వానికి నివేదించింది. ఇళ్ల స్థలాలు, భవనాలు, అపార్ట్‌మెంట్ల విషయంలో ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువలు, ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువలను పోల్చి 25 శాతం, 50, 100 శాతం, మూడు కేటగిరీల్లో పెంపు ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తోంది.

**పారదర్శకంగా మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ**

గ్రామాలు, పట్టణాలు, వార్డులు యూనిట్లుగా తీసకొని సగటు మార్కెట్ విలువలను ఆధారంగా పెంపు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రూపొందించిన ఆ వేదికలను 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్‌కు పంపించారు. ఆ నివేదికలను హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయంలో అదనపు ఐజీలు, జాయింట్ ఐజీలు, జిల్లా రిజిస్టర్లు, పలువురు సబ్ రిజిస్ట్రార్లు గత కొన్ని రోజులుగా సమీక్షించినట్లు సమాచారం. శనివారంతో ఆ ప్రక్రియ పూర్తవడంతో సోమవారం లేదా మంగళవారం పెరిగిన మార్కెట్ విలువల పూర్తి వివరాలను ప్రపభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో, పారదర్శకంగా మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ చేపట్టినట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## వీదురు గాలికి కరెంట్ వైర్లపై వేపచెట్టు

**టీ మీడియా ,మే 24 ,పెబ్బేరు :**

పెబ్బేరు పట్టణంలో ని 12 వ వార్డ్ లో శనివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు వేప చెట్టు విరిగి పక్కనే వున్న కరెంట్ తీగలపై పడి వార్డులో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది స్థానికులు ఈ సమస్యను వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి కి సమాచారం అందించారు తక్షణమే స్పందించిన కౌన్సిలర్ అక్కడికి చేరుకొని జె సి బి సహాయంతో విద్యుత్ సమస్యను పరిష్కరించారు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వందరోజుల పనుల్లో నిర్లక్ష్యం..

**రైతుకు భారీ నష్టం**

**టీ మీడియా,మే24,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం నానునాగర్ తండా పరిధిలో వందరోజుల పనుల సమయంలో జరిగిన నిర్లక్ష్యం ఓ రైతుకు లక్షల రూపాయల నష్టం మిగిల్చింది. బోడు ప్రాంతంలో పనులు నిర్వహిస్తున్న సమయంలో కార్మికులు పొదలకు నిప్పంటించగా,మంటలు అదుపు తప్పి సమీపంలోని వ్యవసాయ భూమికి వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో వ్యవసాయ బోర్లు, బోర్ పైపులు, సాగుకు ఉపయోగించే పరికరాలు పూర్తిగా కాలిపోయినట్లు బాధిత రైతు తెలిపారు. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగినట్లు చెప్పారు. పనుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని రైతు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతుకు తక్షణ పరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఘటనపై బాధిత రైతు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# రోజురోజుకు పెరుగుతున్న సిజేరియన్ డెలివరీలు

- దేశంలో ఏపీ మూడో స్థానం

**టీ మీడియా, మే 24, అమరావతి బ్యూరో :**



రాష్ట్రంలో సిజేరియన్ కాన్పులు నానాటికి పెరిగిపోతున్నాయి. ఇవి ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. జాతీయ సగటు కంటే రాష్ట్రంలో రెట్టింపు ఆపరేషన్లు జరుగుతున్నాయి. మొదటి కాన్పులో ఏకంగా 57 శాతం సిజేరియన్ ఆపరేషన్లే నిర్వహిస్తున్నారు. సిజేరియన్ కాన్పుల వల్ల మంచి కంటే చెడే ఎక్కువని తెలిసినా, అవగాహన లోపంతో కొన్ని ఆస్పత్రుల ధనాశ మూలంగా ఈ పరిస్థితి ఏర్పడింది. ఇటీవల 553 తల్లులపై ఓ సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్?వో మార్గదర్శకాల ప్రకారం మొత్తం జరుగుతున్న ప్రసవాల్లో సిజేరియన్ డెలివరీలు 10 శాతానికి మించకూడదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం ఆంధ్రప్రదేశ్?లో ఈ సంఖ్య 42 శాతం దాటింది. సి-సెక్షన్ డెలివరీల్లో దేశంలో ఏపీ మూడో స్థానానికి చేరడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. దీనిపై ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పబ్లిక్ హెల్త్ విభాగం అధ్యయనం చేసింది. స్టేట్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కన్సల్టెంట్ నాగేంద్రబాబు నేతృత్వంలో ఈ అధ్యయనం నిర్వహించారు. యాటిట్యూడ్ టువర్డ్ బర్త్ మెథడ్ సెలక్షన్ ప్రశ్నావళితో తొలిసారిగా తెలుగులో చేపట్టిన సర్వేలో మహిళల్లో భయం, మూఢ నమ్మకాలు, సామాజిక ప్రభావం, కుటుంబ ఒత్తిడి, తదితర అంశాలపై ఓ అంచనాకు వచ్చారు.

**553 ప్రసవాల్లో 37.6శాతం ప్రసవాలు సిజేరియన్లే**

అధ్యయనానికి రాష్ట్రంలో అధిక సి-సెక్షన్ డెలివరీలు జరుగుతున్న విశాఖపట్నం, కృష్ణా జిల్లాలతోపాటు తక్కువస్థాయిలో ఉన్న చిత్తూరు, అనంతపురం జిల్లాలను ఎంచుకున్నారు. ప్రతి జిల్లాలో ఒక గ్రామీణ, ఒక పట్టణ పీహెచ్సీని ఎంపిక చేసుకున్నారు. 553 మంది తల్లులను ఎంపిక చేసి వారి నుంచి సమాచారం సేకరించారు. 553 ప్రసవాల్లో 37.6శాతం ప్రసవాలు సిజేరియన్లేనని గుర్తించారు. ఇందులో 74.4 శాతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగినట్లు తేలింది. మొత్తం సిజేరియన్లలో తొలిసారి ప్రసవించినవారు 57.1 శాతం మంది ఉన్నారు. గతంలో సిజేరియన్ జరిగిన మహిళల్లో 92.7శాతం మందికి మళ్లీ అదే తరహా డెలివరీలు జరిగినట్లు గుర్తించారు.ఆసుపత్రుల్లో సహజ ప్రసవం, పరికరాల సాయంతో ప్రసవం, సిజేరియన్లకు అవకాశం ఉంది. వీటిలో సిజేరియన్ల వైపే ఎక్కువ మంది మొగ్గుచూపు తున్నట్లు తేలింది. అధిక సిజేరియన్ల వల్ల మరణాలు, తల్లీబిడ్డ ఆరోగ్యానికి ముప్పు, శస్త్రచికిత్స తర్వాత క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా లెక్కచేయని పరిస్థితి ఉంది. గర్భిణులు పురిటి నొప్పులంటే భయపడి సిజేరియన్ల వైపు మొగ్గు చూపడం, మంచి ముహూర్తాలకు బిడ్డలను కనాలనే నమ్మకం ఈ పరిస్థితికి దారి తీస్తోంది. సిజేరియన్లే సులభం, సౌకర్యవంతమని కొందరు ప్రైవేట్ వైద్యులు ఒప్పించడమూ సమస్యగా మారింది. దక్షిణ భారతదేశంలో అత్యధికంగా తెలంగాణలో 60.7 శాతం, తమిళనాడులో 4.9 శాతం, ఏపీలో 42 శాతం సిజేరియన్లు జరుగుతున్నట్లు అధ్యయన బృందం తెలిపింది.

**ప్రసవానంతరం మహిళల్లో సమస్యలు**

వైద్యపరంగా అవసరమైనప్పుడు మాత్రమే సిజేరియన్లు చేయాలి. సరైన అవగాహన లేక సిజేరియన్లకు అంగీకరిస్తున్న మహిళల్లో ప్రసవానంతర సమస్యలు వస్తున్నాయి. దీనిపై ఆశా, ఏఎన్ఎం, మిడ్వైఫ్?ల ద్వారా అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని స్టేట్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కన్సల్టెంట్ నాగేంద్రబాబు చెబుతున్నారు. మితిమీరిన సిజేరియన్లను నియంత్రించే విషయమై ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నామని చెప్పారు.సిజేరియన్ ఆపరేషన్లకు కారణాలు ఏమైనా వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్ల వల్ల అనారోగ్య సమస్యలతోపాటు సామాన్య ప్రజలపై ఆర్థికభారం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వం దీనిపై ఓ కార్యాచరణను రూపొందించాల్సిన అవసరముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## మాజీ ఎమ్మెల్యే జయ రాములు నివాళులు

- అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా , మే 24, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలో కేంద్రంలోని మర్రికుంట దగ్గరకీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే జయ రాములు సమాధి దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక, టిడిపి, డీ.ఎస్.పి, బి.ఎస్.పి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ప్రజా సంఘాల నాయకులుచే ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ మాట్లాడుతూ అప్పట్లో చిన్నగా ఉన్న వనపర్తి నియోజకవర్గాన్ని నీతివంతంగా అభివృద్ధి చేసిన నాయకుడు జయరాములు వనపర్తికి పాలకేంద్రం, కోర్టు, బస్టాండు సాధించిన వ్యక్తి జయరాములు వనపర్తికి డిగ్రీ కళాశాల స్థాపించి విద్యాపర్తి చేసిన వ్యక్తిగా రికార్డ్ సాధించాడని కొనియాడారు. గాయకుడు రాజా రామ్ ప్రకాష్ బృందం పాటలు పాడి అలరించారని, ముఖ్య అతిథులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, రాష్ట్ర కార్యదర్శి రాము యాదవ్, డీఎస్పీ అధ్యక్షుడు రామకృష్ణ మహారాజ్, టిడిపి నాయకులు ఆవుల శీను, చిన్నయ్యా యాదవ్, సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్ గౌడ్, కిరణ్ కుమార్, బీఎస్పీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గంధం నాగరాజు, దేవన్న నాయుడు తదితరులు జయ రాములు గురించి మాట్లాడిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో జయ రాములు కుటుంబ సభ్యులు, వనపర్తి నియోజకవర్గం బీసీ నాయకులు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, కాంగ్రెస్ నాయకులు బొంబాయి బాలకొండయ్య, సమద్, వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య, యాదవ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి గురు రాజ్ యాదవ్, విజేత రాములు, గంధం బాలరాజు, పీఈటీ మురళి , శివకుమార్, నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎబోలా వైరస్ అలర్ట్

- ఆ దేశాలకు ప్రయాణాలు వద్దు
- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**టీ మీడియా, మే 24, ఢిల్లీ బ్యూరో :** ఎబోలా వైరస్? వ్యాప్తి నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో, భారత పౌరులకు ప్రయాణ హెచ్చరికలు జారీ చేసింది. కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాలకు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. ఒకవేళ ఆయా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎవరైనా ఉంటే, వారు విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ కంటే ముందే హెల్త్ డెస్క్ వద్ద రిపోర్ట్ చేయడం తప్పనిసరని ఇదివరకే స్పష్టం చేసింది. మరోవైపు, ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఇటీవల ఎబోలా వ్యాప్తిని గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అదే సమయంలో ఆఫ్రికా సీడీసీ కూడా కాంగో, ఉగాండాలో వ్యాపిస్తున్న ఎబోలా వైరస్ పరిస్థితిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ కాంటినెంటల్ సెక్యూరిటీ'గా గుర్తించింది.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సూచనల ప్రకారం, భారత పౌరులు అత్యవసరం కాని పర్యటనలను వాయిదా వేసుకోవాలని, ప్రస్తుతం ఆ దేశాల్లో నివసిస్తున్న లేదా అక్కడికి వెళ్లిన భారతీయులు స్థానిక ప్రభుత్వాల ఆరోగ్య మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. వ్యక్తిగత పరిశుభ్రత, రక్షణ చర్యల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అంతేకాకుండా విదేశీ ప్రయాణికులపై విమానాశ్రయాల్లో ఆరోగ్య తనిఖీలు కఠినతరం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అవసరమైతే ప్రత్యేక స్క్రీనింగ్ చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.మరోవైపు, ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యవసర కమిటీ, మే 22న సభ్య దేశాలకు తాత్కాలిక మార్గదర్శకాలు జారీ చేసింది. ముఖ్యంగా విమానాశ్రయాలు, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని సూచించింది. కాంగో, ఉగాండా ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో జ్వరం లేదా అనుమానాస్పద లక్షణాలు ఉంటే వెంటనే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. అలాగే వైరస్ గుర్తించిన ప్రాంతాలకు ప్రయాణాలను తగ్గించాలని డబ్ల్యూహెచ్?ఓ సూచించింది.

ప్రస్తుతం దీనికి కచ్చితమైన చికిత్స లేదు!

"మామూలుగా ఎబోలా వైరస్ జంతువులు, గబ్బిలాలకు సోకుతుంది. ఆ వైరస్ సోకిన జంతువులను వేటాడి (బుష్‌మీట్) తినడం వల్ల మనుషులకు వ్యాప్తి చెందుతుంది. అయితే, వ్యాధి లక్షణాలు కనిపించడానికి మాత్రం 21 రోజుల సమయం పడుతుంది. ఫ్లూ, మలేరియా, జ్వరం వంటి లక్షణాలు తొలుత కనిపించినా, చివరకు అవయవాల వైఫల్యానికి దారితీసే అవకాశం ఉంది. కొన్ని కేసుల్లో శరీరం లోపలా, బయటా రక్తస్రావం అయ్యే అవకాశం ఉంది. వైరస్ సోకిన వ్యక్తి శరీర ద్రవాల ద్వారా ఇది ఇతరులకూ వ్యాపిస్తుంది" అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.అయితే, కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటన ప్రకారం, కాంగో, ఉగాండా సరిహద్దు దేశాలు కూడా ప్రమాదంలో ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా సౌత్? సూడాన్? దేశానికి వ్యాధి వ్యాప్తి ముప్పు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించారు. ఎబోలా ఒక తీవ్రమైన వైరల్ హీమరేజిక్ ఫీవర్? అని, ఇది బుండిబుగ్యో వైరస్ స్ట్రెయిన్ వల్ల వ్యాపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి సోకిన వారిలో మరణాల శాతం అధికంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు. అయితే, ఈ స్ట్రెయిన్‌కు ప్రత్యేక వ్యాక్సిన్ లేదా కచ్చితమైన చికిత్స ప్రస్తుతం అందుబాటులో లేదని డబ్ల్యూహెచ్?ఓ పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ వైరస్ లక్షణాలతో చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని పీపీఈ కిట్లు ధరించిన ప్రత్యేక బృందాలు ఖననం చేయాలని అంతర్జాతీయ వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టమైన సూచనలు జారీ చేశాయి. అయితే ఇప్పటివరకు భారత్‌లో బుండిబుగ్యో స్ట్రెయిన్ ఎబోలా కేసులు ఏవీ నమోదు కాలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినప్పటికీ అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపింది.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం

- చర్చలు జరుగుతున్నాయి: జైశంకర్

**టీ మీడియా, మే 24, ఢిల్లీ బ్యూరో :**




అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించాం**

భారత్‌లో పర్యటించడం గర్వకారణమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నడుస్తాయని, రెండూ ఉగ్రవాదబాధిత దేశాలేనని చెప్పారు. ఇరుదేశాలు వ్యూహాత్మక భాగస్వాములని అన్నారు. గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించామని వివరించారు.అమెరికా- భారత్ సంబంధాలు బలపడుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాముల్లో భారత్? ఒకటిగా ఉందని చెప్పారు. ఈ రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధం సంప్రదాయ దౌత్య సంబంధాలకు అతీతమైనదని అభిప్రాయపడ్డారు. "మా వాణిజ్య ప్రతినిధి త్వరలోనే భారత్?కు వస్తారు. గత వారం భారతీయ ప్రతినిధి బృందం అమెరికాను సందర్శించింది. మేము అద్భుతమైన పురోగతిని సాధించాము. అమెరికా, భారత్? మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం సుదీర్ఘకాలం నిలిచి ఉండేలా, ఇరు పక్షాలకూ ప్రయోజనకరంగా సుస్థిరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా, మేము అనేక ఇతర రంగాల్లో కూడా మా సహకారాన్ని కొనసాగిస్తున్నాం. ఉదాహరణకు మా విదేశాంగ శాఖ 'పాక్స్ సిలికా' ప్రతిపాదనను వెలువరించినప్పుడు దానికి మద్దతుగా చేరిన తొలి దేశాల్లో భారతదేశం ఒకటి." అని మార్కో రూబియో అన్నారు.మరోవైపు ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు మార్కో రూబియో. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి మరికొన్నిగంటల్లోనే ప్రపంచానికి ఒక 'శుభవార్త' అందే అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశంపై ట్రంప్ ప్రకటన చేస్తారని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదనేది తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆధిపత్యాన్ని తప్పుపట్టారు.ఇరాన్ పరిస్థితిపై, ఈ రోజు కాస్త ఆలస్యంగా ఈ అంశంపై మరికొన్ని వార్తలు వస్తాయని నేను భావిస్తున్నాను. దీనిపై మరిన్ని ప్రకటనలు చేయడానికి నేను అధ్యక్షుడు ట్రంప్‌కే వదిలేస్తున్నాను. కొంత పురోగతి సాధించాం. అది పూర్తిగా కాకపోయినా గణనీయమైన పురోగతి అని అనుకుంటున్నా. ఇక్కడ అంతిమ లక్ష్యం ఏంటంటే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు. అమెరికా అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఇరాన్ కచ్చితంగా అణ్వాయుధాన్ని కలిగి ఉండదని ట్రంప్ దీనిపై స్పష్టంగా ఉన్నారు. మరొక సమస్య హర్మూజ్ జలసంధికి సంబంధించింది. ఇది అంతర్జాతీయ జలమార్గం. దీనిపై ఇరాన్‌కు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవు. వారు ఒక అంతర్జాతీయ జలమార్గాన్ని ఉపయోగించే వాణిజ్య నౌకలను నాశనం చేస్తామని బెదిరిస్తున్నారు. ట్రంప్ ప్రాధాన్యత ఏంటంటే, ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక దౌత్యపరమైన మార్గాన్ని కనుగొనడం. అధ్యక్షుడి ప్రాధాన్యం ఎప్పుడూ అదే విధంగా ఉంటుంది." అని మార్కో రూబియో అన్నారు.

# ఔటర్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌లు



- ఐదేళ్లలో 5 లక్షల కొత్త ఉద్యోగాలు

**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి ఐదు ప్రపంచ శ్రేణి లైఫ్ సైన్సెస్ సెంటర్లలో ఒకటిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయనుంది. ఫలితంగా ఈ రంగంలో రానున్న ఐదేళ్ల కాలంలో కొత్త ఉద్యోగాలు కల్పించే తెలంగాణ నెక్స్?జెన్ లైఫ్ సైన్సెస్ విధానాన్ని రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. గ్రీన్ ఫార్మాసిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వికేంద్రీకరణ, రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్, తయారీ, సేవలు, నూతన ఆవిష్కరణలు, సమగ్ర, సమతౌల్యంతో కూడిన పారిశ్రామిక అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో చేయనననట్లుగా సమాచారం. 2026-2030 మధ్య కనీసం 25 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులను ఆకర్షించేవిదంగా లక్ష్యాన్ని పెట్టుకుంది.

లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ఈ విధానాన్ని సిద్ధం చేసింది. సమతుల, వికేంద్రీకృత, సమగ్ర పారిశ్రామికాభివృద్ధి కోసం ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ(ఓఆర్?ఆర్?) 1,000 నుంచి 3,000 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేయనుంది. క్లినికల్ పరిశోధనలు, డయాగ్నస్టిక్స్, మెడికల్ ఆరోగ్య సంరక్షణ అందించేవిధంగా, ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి ఈ విధానం ఎంతగానో తోడ్పడుతుంది. తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్ నైపుణ్య శిక్షణ(స్కిల్ ట్రైనింగ్) కల్పించడం ద్వారా అవసరమైన మానవ వనరులను సిద్ధం చేయనుంది. అంకుర సంస్థలు, పరిశోధనలకు అవసరమైన పెట్టుబడులకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) కింద తొలుత రూ.100 కోట్లతో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తుంది. భవిష్యత్?లో రూ.1,000 కోట్లకు పెంచనుంది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్, వైద్యపరికరాలకు సంబంధించిన రంగాలకు తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంది.

**అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు**

రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ యూనిట్లను పారిశ్రామిక సంస్థలుగా వర్గీకరించి, తయారీ యూనిట్లతో సమానంగా ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సాహకాలు అందించనుందనున్నట్లుగా సమాచారం. తద్వారా మరిన్ని అత్యాధునిక పరిశోధనలు, ఆవిష్కరణలు కార్యకలాపాలను ప్రోత్సహించి లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ స్థానం బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. బయలాజిక్స్, ఫ్రాంటియర్ ఆర్అండ్‌డీ, ఆధునిక తయారీ, సెల్ అండ్ జీన్ చికిత్స, బయోసెమిలర్స్, ఎంఆర్ఎన్ఏ ప్లాట్‌ఫాం, సీఆర్ఐఎస్ పీఆర్ టెక్నాలజీ, యాంటీబాడీ డ్రగ్ కాంజుగేట్స్, ఒలిగోన్యూక్లియోటైడ్స్, పెప్టైడ్స్, ప్రెసిషన్‌తో పాటు తదుపరి తరం టెక్నాలజీలు, ప్లాట్‌ఫాంలను అభివృద్ధి చేస్తుంది.

క్లినికల్ పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా అది రోగనిర్ధారిత క్లినికల్ రిజిస్ట్రీలు, క్లినికల్ ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తుంది.

**జీనోన్ వ్యాలీ విస్తరణ**

గ్రీన్ ఫార్మాసిటీని ఏర్పాటు చేసేందుకు కృషి. వ్యర్థాలను బయటకు పంపించే పరిస్థితి లేకుండా జీరో లిక్విడ్ డిశ్చార్జి (జెడ్ఎల్‌డీ) అమలయ్యేవిధంగా సుస్థిరమైన, సమగ్ర పారిశ్రామిక క్లస్టర్లు, సెంట్రల్ వేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్, ఇంధన వ్యవస్థలతో నెట్‌జీరో పద్ధతి అమలు చేస్తుంది.జీనోమ్‌వ్యాలీని 300 ఎకరాల వరకు విస్తరించేందుకు చర్యలువైద్యపరికరాలు, డయాగ్నస్టిక్స్‌లో పరిశోధనలు, తయారీకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో వైద్యపరికరాల సెంటర్?ను విస్తరించనుంది.భద్రతా నియమాలకు లోబడే లైఫ్ సైన్సెస్ సెంటర్లలో 24 గంటల కార్యకలాపాలకు అనుమతిస్తుంది. నిర్దిష్ట సమయంలోగా ప్రతిపాదనలకు ఆమోదం, డీమ్డ్ ఆమోదాలతో అనుమతులకు టీజీ-ఐపాస్ పద్ధతిని ప్రభుత్వం అమలు చేస్తుంది. కేంద్ర అనుమతి సంస్థలతో సంప్రదింపులు చేసేందుకు కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది.అర్హత కలిగినటువంటి ఆర్థిక ప్రోత్సాహకాలును అందించనున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరక స్టాంపుడ్యూటీ మినహాయింపు, మూలధన పెట్టుబడి రాయితీలు, విద్యుత్తు సబ్సిడీలు, భూమి వ్యయం, రాష్ట్ర వస్తుసేవల పన్నుల తిరిగి చెల్లింపులు, భూమి బదిలీ ఛార్జీల మినహాయింపులను ఈ విధానంలో చేర్చింది.

## పంట అవశేషాలను కాల్చవద్దని అవగాహన కల్పించాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**టీ మీడియా, మే 24, హైదరాబాద్ బ్యూరో:**

అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు .ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూలి మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు .మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హతలులేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు

- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి
- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**టీ మీడియా , మే 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో అదివారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు.నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలు అవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయింది.

రైతులు తమ ఆగ్రహ జ్వాలలు,నిరసన తెలిపారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసిపోయింది. యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూసారు.సి.ఎం. మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం అని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారు.

ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగింది.సివిల్ సప్లైస్ అధికారికి స్టీఫెన్ రవీంద్ర కి నా డిమాండ్ అర్హతలేని ట్రెన్స్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశం.పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.మంత్రి,ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.జిల్లాలో 57 మిల్లులో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నారు.మిగతా మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదు.పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్ల కు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు. కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుంది.45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చింది.రైతులను గాలికి వదిలేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది.అక్రమార్కులకు ప్రభుత్వం అండగా నిలిచింది.రైతుల అగచాట్లు,హరిగోసను గమనించిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్.పత్రికా సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి, పలుస. రమేష్ గౌడ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మాజీ వైస్చైర్మన్కర్రెస్వామి, మండలపార్టీమాజీఅధ్యక్షులు మాణిక్యం,వనం. రాములు, జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల. రాము,సయ్యద్ .జెమిల్, బాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

**మార్కెట్ యార్డ్ సందర్శన**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను పరామర్శించి ఓదార్చారు.రైతుల ఆవేదనను విన్న నిరంజన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యవల్ల నోటికాడికి వచ్చిన ధాన్యం నీటి పాలు అయ్యిందని తడిసిన ప్రతిగింజా కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు సంఘీభావం తెలిపి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నిరంజన్ రెడ్డి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భారీ వర్షానికి ఇంటిపై విరుచుకు పడ్డ చెట్టు

**టీ మీడియా, మే 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం కురిసిన గాలివానలకు ఉరుములు మెరుపులతో భారీ వర్షం రావడంతో ఎస్సీ కాలనీ 21వ వార్డు లో ఇండ్ల మధ్యలో ఉండే భారీ చెట్లు విరిగిపడి ద్యారపోగు చిన్న గట్టయ్య ఇంటిపై పడింది. ఇట్టి విషయాన్ని ద్యారపోగు పెద్దగట్టయ్య కుమారుడు మోహన్ స్థానికంగా ఉండే వనపర్తి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ కి సమాచారం ఇవ్వగా వారు అక్కడ చేరుకొని విరిగిపడిన భారీ చెట్టును ఆగిపోయిన అండర్ డ్రైనేజీని కాలువను పరిశీలించి వారు వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కి సమాచారం ఇవ్వగా వారు వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో విరిగిపడిన భారీ చెట్టును మిషనరీ తో తొలగించడం జరిగింది.భారీ గాలులతో కూడిన వర్షం పడడంతో కాకులోరం నారాయణ ఇంటి కప్పు రేకులు విరిగిపోవడం జరిగింది. వారి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వార్డులో ఉండే పలు సమస్యలు అండర్ డ్రైనేజ్ జామ్ కావడం వల్ల దుర్వాసన రావడంతో వార్డులో ఉండే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ కి ద్యారపోగు వెంకటేష్ తెలిపారు.అట్టి విషయం వెంటనే పరిష్కరిస్తామని కమిషనర్ తెలియజేయడం జరిగింది.